సాక్షి 24|7
ఆదివారం 22-9-2019
ఒడిశా
ODISHA



## నందన కానన్‌లో ఏనుగు మృతి

భువనేశ్వర్: రాష్ట్రంలో పేరొందిన బారంగ్ జంతు ప్రదర్శన శాలలో ఇటీవల కాలంలో ఏనుగులు తరచూ మరణిస్తున్నాయి. హెర్పిస్ వ్యాధి సోకడంతో ఏనుగులు కుప్ప కూలిపోతున్నట్లు వన్య ప్రాణి ప్రియులు ఆందోళన చెందుతున్నారు. తాజాగా శనివారం నందన కానన్‌లో గౌరి అనే ఏనుగు మృతి చెందింది. ఈ సంఘటన పట్ల అటవీ, పర్యావరణ శాఖ - మిగతా 2లో▸

# చంద్రునికి గురి

- అంతరిక్షంలోకి మానవుడు
- కొత్త అధ్యయనాలకు వైఫల్యమే బీజం
- ఐఐటీ మేధావులకు ఇస్రో చైర్మన్ పిలుపు



కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఇస్రో చైర్మన్ డాక్టర్ కె.శివన్

భువనేశ్వర్: అంతరిక్షంలోకి మానవుని యానం అతి త్వరలో ఆరంభం అవుతుంది. వచ్చే ఏడాది డిసెంబరు నాటికి ఈ కల సాకారం చేయడం ధ్యేయం. చంద్రునికి గురి పెట్టండి. గురి తప్పితే చుక్కల్లో ఒకరవుతారు. అని ప్రఖ్యాత అంతరిక్ష వైజ్ఞానికుడు, ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) అధ్యక్షుడు డాక్టర్ కె. శివన్ అన్నారు. స్థానిక భారతీయ సాంకేతిక సంస్థ (ఐఐటీ) 8వ స్నాతకోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం భువనేశ్వర్ వచ్చిన ఆయన కార్యక్రమంలో సుదీర్ఘంగా ప్రసంగించారు. చంద్రయాన్-2 మిషన్ స్వల్ప వైఫల్యం లోతైన పరిశోధనకు బీజం నాటింది. వైఫల్యం లేకుంటే కొత్త అధ్యయనం ఆవిష్కరణ కుంటుబడుతుందని ఈ అనుభవం నేర్పిందని ఐఐటీ విద్యార్థుల్ని ఉద్దేశించి ప్రసంగించారు. అభ్యాసం నిరంతర ప్రక్రియ. వైఫల్యాలు అభ్యాసానికి అంకురార్పణ. సృజనాత్మక బాటలో పిరికితనం లేకుండా ముందుకు దూసుకుపోవాలని ఇంజినీరింగ్ మేధావులకు పిలుపునిచ్చారు. అర్హతలు, భావి ప్రణాళికతో జీవన శైలి ముడి పడుతుందని భ్రమ పడడం తగదు. అక్కరకు వచ్చిన అవకాశాల్ని సృజనాత్మకతతో మలుచుకుని పట్టు వీడకుండా సాధన చేస్తే అద్భుత ఫలితాలు రానే వస్తాయనే భరోసాను యువతకు కల్పించారు. ఈ నేపథ్యంలో ఆయన జీవన శైలిని ప్రత్యక్ష ఉదాహరణగా పేర్కొన్నారు. విద్యాభ్యాసం నుంచి మొదలుకుని తన జీవితంలో ప్రతి మైలు రాయిని ద్వితీయ సాధనతోనే సాధించినట్లు వివరించారు. అనుకున్నది ఒకటి, జరిగినది ఒకటిగా తన జీవితం అంతా సాగుతోందని తెలిపారు.

### చంద్రయాన్-2 ఫలితాలు అపురూపం

చంద్రయన్-2 ప్రయోగం వైజ్ఞానిక రంగానికి ఊహించని వరాల్ని ప్రసాదించింది. కేవలం ఒక సంవత్సరం కాల పరిమితితో నింగికి ఎగసిన చంద్రయాన్-2 కాల పరిమితి ఊహాతీతంగా ఏడున్నర సంవత్సరాలకు విస్తరించిందన్నారు. వైజ్ఞానిక పరిశోధన, సాంకేతిక పరిజ్ఞానం రెండు శాఖలుగా చంద్రయాన్-2 ఆవిష్కరణ జరిగింది. వైజ్ఞానిక విభాగం అద్భుత ఫలితాలు సాధించడంతో ఈ కార్యక్రమం 98 శాతం విజయవంతమైనట్లు ఆయన విశ్లేషించారు. ఈ విజయంతో వైజ్ఞానిక పరిశోధనలకు రానున్న ఏడున్నరేళ్ల వరకు వైజ్ఞానిక సమాచారం చేరుతుంది.

### గగనయానం అద్భుత ధ్యేయం

భారత దేశపు వైజ్ఞానిక, సాంకేతిక సామర్థ్యానికి గగనయాన్ ప్రాజెక్టు అంకురార్పణ. మానవ అంతరిక్ష

- మిగతా 2వపేజీలో ▶



కార్యక్రమంలో పాల్గొన్న ఐఐటీ విద్యార్థులు



# ఘనంగా ఐఐటీ 8వ స్నాతకోత్సవం

భువనేశ్వర్: ఉన్నతమైన ఇంజినీరింగ్ విద్యా రంగంలో మేధావులుగా నిలిచిన మేటి విద్యార్థి వర్గం అకుంఠిత దీక్షతో ముందుకు సాగి శ్రేష్ఠ భారత్ నిర్మాతలుగా నిలవాలని ప్రముఖులు పిలుపునిచ్చారు. స్థానిక భారతీయ సాంకేతిక సంస్థ 8వ స్నాతకోత్సవాన్ని క్యాంపస్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 36 మందికి పీహెచ్‌డీ, 105 మందికి ఎమ్. టెక్, 67 మందికి ఎంఎస్సీ, 152 మందికి బీటెక్ ఉత్తీర్ణత పట్టాలు ప్రదానం చేశారు. ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు డాక్టర్ కె.శివన్ ఈ కార్యక్రమంలో స్నాతకోత్సవ ప్రసంగం ప్రదానం చేశారు. సమాజం వైజ్ఞానిక బాటలో సాంకేతిక పరిజ్ఞానంతో యువ ఇంజినీర్ల సారథ్యంలో ముందుకు సాగాలని ఆయన అభినందించారు.



రాష్ట్రపతి బంగారు పతకం ఉత్తీర్ణునితో డాక్టర్ కె.శివన్

కంప్యూటరు సైన్స్ ఇంజినీరింగు విద్యార్థి స్రోహన్ మహాపాత్రో భారత రాష్ట్రపతి బంగారు పతకంతో ఉత్తీర్ణత సాధించారు. ఎమ్.టెక్ విద్యార్థి రాహుల్ దాస్, ఎమ్ఎస్సీ (కెమిస్ట్రీ) విద్యార్థి అనుభవ నాథ్ డైరెక్టర్ స్వర్ణ పతకం సాధించారు.

గోనుగుంట్ల నీహారిక, ఇందిరా సింగ్ ఢాకర్, గౌరవ్ విశాల్, చౌదరి హృషీకేష్ ఉమేష్, అనుభవ నాథ్, శర్మిష్ట దే, కౌశిక్ నాగేశ్వర జైశ్వాల్, సుజయ్ నంది రజత పతకాలతో ఉత్తీర్ణత సాధించారు. ఐఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ ఆర్.వి.రాజ కుమార్, బోర్డు ఆఫ్ గవర్నర్స్ సభ్యులు, పలు శాఖల డీన్‌లు, అధ్యాపక ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.